నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్
సోమవారం 19 జనవరి 2026 పేజీలు 10





# చేవెళ్ల చైర్మన్ ఎవరో?!

- హస్తం పార్టీలో చైర్మన్ పీఠం ఆశిస్తున్న ముగ్గురు అభ్యర్థులు
- తొలి సింహాసనం అధిరోహించేందుకు తీవ్ర పోటీ
- సొంత గూటికి చేరిన మాజీ జడ్పీటీసీ మంగళి బాల్‌రాజ్
- బీఆర్ఎస్‌లో కరువైన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి
- అభ్యర్థి కోసం వేట మొదలు పెట్టిన బీజేపీ నేతలు




3 లో













రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 18)

చేవెళ్ల, మొయినాబాద్ మున్సిపల్ తొలి సింహాసనాన్ని అధిరోహించే అభ్యర్థులు ఎవరోనని రాజకీయ నాయకులు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఉండగా అందులో నాలుగు మున్సిపాలిటీలు ఆమనగల్లు, చేవెళ్ల, ఇబ్రహీంపట్నం, శంకర్‌పల్లి మున్సిపాలిటీలను జనరల్‌కు కేటాయించారు. మిగిలిన మొయినా బాద్ మున్సిపాలిటీ ఎస్సీ జనరల్ కాగా, షాద్‌నగర్ మున్సిపాలిటీ బీసీ మహిళకు కేటాయించారు. జనరల్‌కు కేటాయించిన స్థానాల్లో ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి.

# ఆదిపత్యపోరుకు పులిస్టాప్..?

- షాద్‌నగర్ బీఆర్ఎస్ సుప్రీమ్ అంజయ్యనే
- గ్రూపు రాజకీయంపై ఎమ్మెల్సీకి క్లాస్
- కేటీఆర్, హరీశ్‌రావు ముందు వాడివేడి చర్చ
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వ్యవహారం




**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 18):** షాద్‌నగర్ బీఆర్ఎస్‌లో ఆదిపత్య పోరుకు పులిస్టాప్ పడిందా..? ఇంతకాలం గ్రూపులుగా వ్యవహారాలు నడిపిన నాయకులకు బీఆర్ఎస్ అదిష్టానం క్లారిటీ ఇచ్చిందా ? అంటే అవుననే విషయాలు విశ్వసనీయంగా బయటకు వస్తున్నాయి. సోషల్ మీడియాలో ఇందుకు సంబందించిన వ్యవహారం షాద్‌నగర్ ప్రాంతంలో వైరల్‌గా మారింది. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ల మధ్య కొంతకాలంగా చాలా గ్యాప్ వచ్చింది. ఏ కార్యక్రమాలు చేసినా ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు ఎవరికి వారే ముందుకు పోతూ వస్తున్నారు. ఒక స్థాయిలో బీఆర్ఎస్ అగ్రనాయకులు షాద్‌నగర్ వచ్చిన సందర్భాల్లో తమకు ప్రజల్లో ఉన్న బలంపై ప్రదర్శనలు కూడా చేసినట్లు నిమోజకవర్గంలో చర్చ జరిగింది. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే స్వగ్రామంలో జరిగిన గొడవ చిలికి చిలికి గాలివానలా మారింది. ఈ వ్యవహారం అనంతరం ఎమ్మెల్సీ సహనం కోల్పోయి మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌పై మీడియా మిగతా 3లో

# ఉపాధి హామీపై ఊరూర అవగాహన



- రేపటి నుంచి వచ్చేనెలా ఒకటి వరకు కార్యక్రమం
- ఈనెల 20న ఆలూరు నుంచి ప్రారంభం
- డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 18) : ఉపాధిహామి చట్టంపై ఊరూరా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి తెలిపారు. ఈనెల 20 నుంచి వచ్చేనెలా ఒకటో తేది వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చేవెళ్ల మండలం ఆలూరు గ్రామం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. నాడు మన్మోహన్ సింగ్ ప్రారంభించిన శిలాఫలకం నుంచి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఎనమిది నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మిగతా 3లో

# 'ఈ-శ్రమ్'తో అసంఘటిత కార్మికులకు భరోసా




- గుర్తింపు కార్డుతోనే కేంద్ర సంక్షేమ పథకాల లబ్ధి
- మీ సేవా కేంద్రంలో రూ. 110తో రిజిస్ట్రేషన్
- జిల్లాలో 2.50 లక్షల మంది అసంఘటిత కార్మికులు
- గుర్తింపు కార్డులు పొందింది 50 వేల మందే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జనవరి 18)ః అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు కేంద్ర ప్రభుత్వం 'ఈ శ్రమ్' పథకం ద్వారా భరోసా కల్పిస్తోంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో నిర్మాణ రంగం (భవన నిర్మాణం)తో పాటు షాపులు, కిరాణాలు, ఆటోలు, లారీలు, పెట్రోల్ బంకులు, అడ్డాకూలీలు, తోపుడు బండ్లు, వీధి వ్యాపారులు, కుటీర పరిశ్రమలు, హోటళ్లు, రెస్టారెంట్లు మిగతా 3లో

# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

- మండల కేంద్రంలో ఎమ్మెల్యే పుట్టినరోజున కేక్‌కట్‌చేసి ప్రజలకు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి
- ఎమ్మెల్యే, ఆయన సతీమణిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపిటిసి కొత్త పాండుగౌడ్, విజయడైరీ చైర్మన్, నాయకులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 18): కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం మాడ్గుల మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ కసిరెడ్డి పుట్టినరోజు కేక్‌ను కట్‌చేసి ప్రజలు, పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, అన్నెబోయిన్‌పల్లి సర్పంచ్ ఆమనగంటి భాస్కర్‌రెడ్డి, మాడ్గుల ఉపసర్పంచ్ సూధిని శరత్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అన్నేపాక (మిద్దె) రాములు, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ బొజ్జ జక్కాల్‌రెడ్డి, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లే జంగయ్యగౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేతలు సూధిని కొండల్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్, మేరావత్ రవినాయక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హైద్రాబాద్‌లోని కర్మాన్‌ఘాట్ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆయన సతీమణీ మాధవిరెడ్డిలను మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, పలువురు సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ తెలిపారు. తమతో కలిసి ఎమ్మెల్యేను సత్కరించి శుభాకాంక్షలు తెలిపినవారిలో మాడ్గుల మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, అందుగుల సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్‌నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల శేఖర్‌గౌడ్, నేనావత్ బాలునాయక్, జరావత్ లాలునాయక్, ఎల్.ఎన్.రెడ్డి, నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నట్లు కొత్త పాండుగౌడ్ వివరించారు.

# ఘనంగా శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి రథోత్సవం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 18) : చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి రథోత్సవం ఆదివారం సాయంత్రం కన్నులపండువగా జరిగింది. ఈరథోత్సవ ఊరేగింపులో ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది అమావాస్య రోజున రథోత్సవ వేడుకలను నిర్వహించడం ఆనావాయితీగా వస్తుంది. ఇందులో భాగంగానే మున్సిపాలిటి కేంద్రంలోని శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి దేవాలయం నుంచి భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామిల ఉత్సవ మూర్తులను రథంపై పెట్టి గోవింద నామస్మరణతో చేవెళ్లలోని ప్రధాన రోడ్డుపై రథాన్ని ఊరేగించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వరకు ఈ రథోత్సవాన్ని భక్తులు లాగుతూ తీసుకెళ్లారు. దారిపోడవున భక్తులు రథోత్సవంపై కొలువుదీరిన దేవతలకు పూజలు నిర్వహించారు. గోవిందనామస్మరణతో గ్రామం మర్మోగింది. రథాన్ని లాగేందుకు సైతం భక్తులు పోటీ పడ్డారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద స్వామివారికి అభిషేకం, అర్చన తదితర కార్యక్రమాలను ప్రధాన పూజారులు వామనాచార్యులు, కన్న పంతులు,శ్రీకాంత్ శ్రీపాద్, అనంత్, వైభవ్ ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈవేడుకల్లో నాయకులు, గ్రామపెద్దలు, యువకులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 18): కడ్తాల్ మండలం వాసుదేవ్‌పూర్ గ్రామానికి చెందిన యువజనకాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ హరినాయక్, వార్డుసభ్యులు, నాయకులతో కలిసి ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో సత్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో వార్డుసభ్యులు, నాయకులతో కలిసి కసిరెడ్డిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని హరినాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనునాయక్, వార్డుసభ్యులు శిరీష రవినాయక్ తదితరులు ఉన్నట్లు హరినాయక్ వివరించారు.

# ఎన్నికల నోటిఫికేషన్‌ను అవగతం చేసుకోకుండ అవివేకం తగదు

- రేషన్‌డీలర్లుగా ఉంటూనే అప్పారెడ్డిపల్లి సర్పంచ్‌లాగే రాష్ట్ర వ్యాప్తంగా **83** మంది సర్పంచ్‌లు గెలుపొందారు
- రేషన్ డీలర్‌గా వున్నవారు సర్పంచ్‌గా పోటీచేయవద్దని ఎన్నికల నోటిఫికేషన్‌లో ఎక్కడా లేదు
- కుటిలయత్నాలతో ప్రజలను తప్పుదోవపట్టించాలని చూడడం మానుకొని గ్రామాభివృద్ధికి సహకరించాలి : కాంగ్రెస్ సీనియర్‌నేత పల్లేటి యాదయ్య



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 18):తెలంగాణలో రెండో విడత సాధారణ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమీషన్ జారీచేసిన నోటిఫి కేషన్‌లో రేషన్‌డీలర్‌గా వున్నవారు గ్రామపంచాయతి ఎన్నికల్లో పోటీ చేయవద్దని ఎక్కడా పొందు పర్చలేదని మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్‌నేత పల్లేటి యాదయ్య అన్నారు. 2025 సాధారణ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లలో రేషన్ డీలర్లుగా వున్నవారు మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి సర్పంచ్ కాస సత్యనారాయణతో కలుపుకొని 83మంది ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు అప్పారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం పల్లేటి యాదయ్య మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమీషన్ జారీ చేసిన నోటిఫికేషన్‌ను అవగతం చేసుకోకుండ కొంతమంది ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు విఫలయత్నం సాగిస్తున్నట్లు తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు సాగించినప్పటికి ప్రజాస్వామ్యబద్దంగా గ్రామంలో మెజార్టీ ప్రజల అభిమానంతో గెలుపొందిన సర్పంచ్ కాస సత్యనారాయణకు ఎలాంటి కీడు తలపెట్టలేరని యాదయ్య ఉద్ఘాటించారు. తమ గ్రామానికి చెందిన మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గౌరవరం విష్ణువర్ధన్‌రెడ్డిలతో పాటు పార్టీలకతీతంగా సత్యనారాయణకు ప్రజల మద్దతు ఉన్నదని, ఆయనను రాజకీయంగా ఢీకొట్టలేని కొందరు చోటామోటా నాయకులు కుటిలయత్నాలకు తెరలేపిన ప్పటికి ప్రజలు వారి మాటలు నమ్మేస్థితిలో లేరని పల్లేటి యాదయ్య స్పష్టం చేశారు. ఇకనైనా సదరు వ్యక్తులు సర్పంచ్ సత్యనారాయణపై విషప్రచారం, కుటిలయత్నాలు మాని అప్పారెడ్డిపల్లి గ్రామాభివృద్ధికి కలిసిరావాలని కాంగ్రెస్ సీనియర్‌నేత యాదయ్య కోరారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మతులు ఉంటే విద్యుత్ సిబ్బందికి తెలపాలి

- సొంత నిర్ణయాలతో ప్రమాదాలకు గురికావద్దు
- విద్యుత్‌శాఖ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 18): వ్యవసాయ బావుల వద్ద, ఇండ్లకు వచ్చే కరెంట్‌లో అంతరాయం ఉంటే విద్యుత్ అధికారులకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించుకోవాలని ఏఈ వేణుగోపాల్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... ట్రాన్స్‌ఫార్మర్‌లను ఆఫ్ చేయకుండా సొంత నిర్ణయాలతో ప్రమాదాలకు గురికావద్దన్నారు. ట్రాన్స్‌ఫార్మార్‌లు, స్థంబాలు ఎక్కే టప్పుడు మీ గ్రామ లైన్‌మెన్‌కు సమాచారం అందించాల న్నారు. విద్యుత్ ప్రమాదానికి గుర్రై బార్య,పిల్లలకు దూరం కావడం జరగుతుందని, తొందరపడి నిర్ణయాలు తీసుకోవడం మంచిదని విజ్ఞప్తి చేశారు.విద్యుత్ శాఖ అందించే సమాచారాన్ని గ్రామాల సర్పంచ్‌లు మీగ్రామాల ప్రజలకు తెలపాలని ఏఈ కోరారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వం అవసరం
- కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొలుకుల పాండయ్య బీఆర్ఎస్‌లో చేరిక

కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 18): తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్సీ సెల్ అధ్యక్షులు కొలుకుల పాండయ్య కాంగ్రెస్ నుండి సబితారెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌యువీ యువనాయకుడు పొన్న ప్రశాంత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పాండయ్య మాట్లాడుతూ...సబితారెడ్డి సారథ్యంలో పని చేస్తూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో అంకిత భావంతో పనిచేసిన సీనియర్ నాయకులు విలువలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



## ఉపాధి హామీపై ఊరూర అవగాహన

*మొదటిపేజీ తరువాయి...*

వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, టీపీసీసీ నేతలు హాజరవుతున్నట్లు చెప్పారు. పార్టీ సీనియర్ నాయకులు, కొత్తగా గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో పాటు మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వీబీజీరామ్‌జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపాధి హక్కు, పంచాయతీలకు పాలన హక్కులు తిరిగి కల్పించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ, గ్రామ పంచాయతీలకు రాజ్యాంగ బద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు.

## ఆదిపత్యపోరుకు పులిస్టాప్..?

*మొదటిపేజీ తరువాయి...*

ముందే పరుష పదజాలంతో విరుచుకుపడ్డాడు. దీంతో ఒక్కసారిగా షాద్‌నగర్ బీఆర్ఎస్‌లో ఉన్న గ్రూపు తగాదాల అంశం చర్చనాయాంశంగా మారింది. ఎమ్మెల్సీ మాట్లాడిన మాటలకు మాజీ ఎమ్మెల్యే స్పందించకుండా విషయం అధిష్టానం దృష్టికి తీసుకువెల్లాడు. ఇదంతా ఇలా ఉంటే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై శనివారం నియోజకవర్గ నాయకులతో బీఆర్ఎస్ అధిష్టానం సమావేశమయ్యింది. ఇందులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, మల్లారెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, ఆల వెంకటేశ్వర్లు, నరేందర్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కేశంపేట మండల మాజీ ఎంపిపి రవీందర్ యాదవ్‌తో పాటుగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఇందులో బాగంగా మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు సమాచారం. ఇందులో బాగంగానే షాద్‌నగర్ మున్సిపల్ విషయం ప్రస్థావనకు వచ్చినపుడు ఇటీవల ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే మధ్య జరిగిన వ్యవహారం చర్చకు వచ్చినట్లు తెలిసింది. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సీనియర్ నాయకుడని, కేసిఆర్ స్వయంగా ఆయనను గౌరవిస్తాడని అలాంటి వ్యక్తి పట్ల పరుష పదజాలం ఎందుకు వాడాల్సి వచ్చిందని ప్రశ్నించినట్లు విశ్వసనీయ సమాచారం. మీడియా ముందు వయసును కూడా చూడకుండా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌పై నోరు పారేసుకున్న ఎమ్మెల్సీని సున్నితంగా కేటిఆర్, హరీశ్‌రావులు మందలించినట్లు సమాచారం. ఈ విషయమై మాజీ ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని సూచించగా అందుకు అంగీకరించి ఎమ్మెల్సీ సారీ చెప్పినట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. షాద్‌నగర్ నియోజకవర్గానికి సంబందించి అంజయ్య యాదవ్ సుప్రిమ్ అని మున్సిపల్ ఎన్నికల్లోనూ అయనే చూసుకుంటాకరని ఎమ్మెల్సీ ముందే కేటిఆర్, హరీశ్‌రావులు స్పష్టం చేసినట్లు తె లుస్తుంది. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో మరేదైనా మున్సిపాలిటీ ఎన్నికల బాధ్యత చేపట్టాలని ఎమ్మెల్సీకి సూచించినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అగ్రనాయకులు కుండ బద్దలు కొట్టినట్లు అంజయ్య యాదవ్ కు మద్దతుగా నిలవడంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో నాయకుల మధ్య ఆధిపత్య పోరుకు పులిస్టాప్ పడ్డట్లేన నే చర్చ జరుగుతుంది. మరి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పరిస్థితి ఎలా ఉండబోతుందో వేచి చూడాల్సిందే.

# చేవెళ్ల చైర్మన్ ఎవరో?!

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 18) :** చేవెళ్ల, మొయినాబాద్ మున్సిపల్ తొలి సింహాసనాన్ని అధిరోహించే అభ్యర్థులు ఎవరోనని రాజకీయ నాయకులు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఉండగా అందులో నాలుగు మున్సిపాలిటీలు ఆమనగల్లు, చేవెళ్ల, ఇబ్రహీంపట్నం, శంకర్‌పల్లి మున్సిపాలిటీలను జనరల్‌కు కేటాయించారు. మిగిలిన మొయినాబాద్ మున్సిపాలిటీ ఎస్సీ జనరల్ కాగా, షాద్‌నగర్ మున్సిపాలిటీ బీసీ మహిళకు కేటాయించారు. జనరల్‌కు కేటాయించిన స్థానాల్లో ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. ఇప్పటికే చేవెళ్లలో చైర్మన్ అభ్యర్థులు పోటీకి రంగం సిద్ధం చేసుకున్నారు. పార్టీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. చేవెళ్ల చైర్మన్ స్థానం జనరల్‌కు కేటాయించడంతో... ముగ్గురు అభ్యర్థులు పదవిపై ఆశలు పెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చేవెళ్ల మాజీ పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి తన భార్య సమతారెడ్డి ఎన్నికల బరిలో దింపేందుకు పావులు కదుపుతున్నారు. రిజర్వేషన్లు మహిళలకు అనుకూలంగా రావడంతో మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి మున్సిపల్ బరిలో ఉండేందుకు ఆసక్తి చూపుతున్నారు. చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి పోటీలో ఉండనుంది. ప్రస్తుతం 15, 16వ వార్డుకు పోటీ ఎక్కువగా ఉంది. ప్రస్తుతం దేవర సమతా వెంకట్‌రెడ్డి, మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి ఇరువురు 16 వార్డు నుంచి పోటీ చేసేందుకు పోటీ పడుతున్నారు. పార్టీ టికెట్ కోసం ఎవరికి వారు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇరువురి అభ్యర్థుల్లో టికెట్ ఎవరికి ఇవ్వాలనే విషయంపై చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తర్జనభర్జన పడుతున్నారు. ఇదిలా ఉండగా.. మాజీ జడ్పీటీసీ మంగలి బాల్‌రాజ్ ఇటీవలే బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాల్‌రాజ్ తన భార్యమంగలి నాగమ్మ (మాజీ సర్పంచ్), లేదా పెద్ద కోడలు మంగలి కళ్యాణిని ఎన్నికల బరిలో దింపాలనుకుంటున్నారు. 18వ వార్డు బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో ఈ వార్డు నుంచి పోటీ చేయనున్నారు. చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని మంగలి బాల్‌రాజ్ చక్రం తిప్పుతున్నారు. ఈ సారి చేవెళ్ల కొత్తగా మున్సిపల్ కావడతో తొలి పీఠం అధిరోహించేదెవరనే విషయంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి ఎవరనే విషయాన్ని ఎమ్మెల్యే కాలె యాదయ్య ఇంకా ప్రకటించలేదు. అందరూ పోటీ చేసి గెలిసి వస్తే.. షీల్డు కవర్‌లో చైర్మన్ అభ్యర్థి ఎవరనే విషయం నేరుగా అభ్యర్థి చేతికి అందుతుందని పేర్కొంటున్నారు. చేవెళ్ల మున్సిపాలిటీలో మొత్తం 18 వార్డులు ఉండగా పల్గుట్ట, కందవాడ, మల్కాపూర్, మల్లారెడ్డిగూడ, పామెన, ఇబ్రహీంపల్లి, చేవెళ్లలో జనరల్ మహిళకు మూడు కేటాయించారు. ఆయా వార్డులు జనరల్ స్థానాలు వస్తాయని అంచనా వేసుకున్న నేతలకు ఆశలు తలకిందులయ్యాయి. జనరల్ మహిళకు ఎక్కువ సీట్లు కేటాయించడంతో నేతలు వారి భార్యలను ఎన్నికల బరిలో నిలిపేందుకు సన్నద్ధమవుతున్నారు. ఒక్కో వార్డుకు ముగ్గురు చొప్పున పార్టీ టికెట్‌ను ఆశిస్తున్నారు. ప్రస్తుతంటికెట్ ఎవరిని వరిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది.

ఇదిలా ఉండగా మొయినాబాద్ మున్సిపల్ ఈసారి కొత్తగా రూపాంతరం చెందింది. మొదటి సారిగా చైర్మన్ స్థానం ఎస్సీ జనరల్‌కు కేటాయించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 2023లో ఎమ్మెల్యే టికెట్‌ను ఆశించిన షాబాద్ దర్శన్ ఈసారి ఎలాగైనా మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలనుకుంటున్నాడు. 14వ వార్డు ఎస్సీ జనరల్ కేటాయించడంతో ఇక్కడ నుంచి పోటీ చేయనున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి దప్పు రాజు తన భార్యను బరిలో దింపేందుకు పావులు కదుపుతున్నాడు. బీజేపీ పార్టీ నుంచి కంజర్ల ప్రకాశ్ తన కొడుకును రంగంలో దింపాలనే ఆలోచనలో ఉన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం కాంగ్రెస్ పార్టీ తరపున సాత ప్రవీణ్‌కుమార్ బరిలో ఉండనున్నారు. ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, అమనగల్లు మున్సిపల్ చైర్మన్ పీఠాల కోసం అభ్యర్థులు ఇంకా ఎవరు ముందుకు రాలేదు. మరో రెండో రోజుల్లో అభ్యర్థులు ఎవరనే విషయం తెరపైకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# 'ఈ-శ్రమ్'తో అసంఘటిత కార్మికులకు భరోసా

*మొదటిపేజీ తరువాయి...*

తదితర రంగాల్లో సుమారు 2.50 లక్షల మంది అసంఘటిత కార్మికులు ఉపాధి పొందుతున్నట్లు కార్మిక సంఘాలు వెల్లడిస్తున్నాయి.

**కార్మిక చట్టాల అమలు అవసరం:**

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల కోసం రంగాల వారీగా వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ వంటి కార్మిక చట్టాలను కఠినంగా అమలు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అర్హులైన ప్రతి కార్మికుడికి కార్మికశాఖ గుర్తింపు కార్డు అందాల్సి ఉన్నప్పటికీ వివిధ కారణాలతో ఈ ప్రక్రియ నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గుర్తింపు కార్డు తప్పనిసరి:**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి పొందాలంటే కార్మికశాఖ జారీ చేసే గుర్తింపు కార్డు తప్పనిసరి. అర్హులైన కార్మికులు సమీపంలోని మీ సేవా కేంద్రంలో కేవలం రూ.110 చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే కేంద్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి.

**గుర్తింపు కార్డు ఉంటే లభించే సాయం:**

ప్రసూతి తేదీ నుంచి ఏడాదిలోగా దరఖాస్తు చేస్తే అసంఘటిత కార్మికుడు, ఆయన భార్య, ఇద్దరు కుమార్తెలకు రెండు కాన్పులకు రూ.30 వేలు, ఇద్దరు కుమార్తెల వివాహాలకు రూ.30 వేల చొప్పున ఆర్థిక సాయం అందుతుంది. ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి చెందితే నామినీకి రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షలు చెల్లిస్తారు. శాశ్వత అంగవైకల్యానికి రూ.5 లక్షలు, పాక్షిక అంగవైకల్యానికి రూ.4 లక్షలు అందిస్తారు. అంత్యక్రియలకు రూ.30 వేలు, దీర్ఘకాలిక వ్యాధులతో చికిత్స పొందుతున్న వారికి ప్రతి నెలా రూ.4,500 సహాయం ఉంటుంది. సభ్యత్వం లేని కార్మికుడు పనిప్రదేశంలో మృతి చెందితే రూ.50 వేల ఆర్థిక సాయం, అంత్యక్రియలకు రూ.30 వేలు అందిస్తారు. 18 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న కార్మికులకు ఈ పథకం వర్తిస్తుంది. ఏడాదిలో కనీసం 90 రోజులు భవన నిర్మాణ రంగంతో సహా అసంఘటిత రంగంలో పనిచేసి ఉండాలి.

**గుర్తింపు కార్డులు పెంచాలని డిమాండ్:**

జిల్లాలో అసంఘటిత రంగంలో సుమారు 2.50 లక్షల మంది కార్మికులు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు కార్మికశాఖ జారీ చేసిన గుర్తింపు కార్డులు కేవలం 50 వేలే ఉన్నట్లు తెలుస్తోంది. గుర్తింపు కార్డు ఉంటేనే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి లభిస్తుండటంతో అర్హులందరికీ వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- ఎస్ఐ రమేష్ కుమార్
- జెసిఐ వ్యవస్థాపక అధ్యక్షుడు చేదురుపల్లి శ్రీనివాస్

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 18):** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్, జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జేసిఐ) వ్యవస్థాపక అధ్యక్షుడు చేదురుపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలో జెసిఐ ఆధ్వర్యంలో యువతకు మాదకద్రవ్యాలు,గంజాయి వ్యతిరేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు వాడడం ద్వారా జీవితం నాశనం నాశనం చేసుకొని కుటుంబ సభ్యులకు భారంగా మిగులుతారన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు




విక్రయించినా, సేవించినట్లు తెలిసినా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మాదకద్రవ్య నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు విఠల్, శ్రీనివాస్, శరత్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థిని జి. సృజన

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 18):** ఇంటర్మీడియట్ విద్యార్థిని జి. సృజన ఎస్ జిఎఫ్ అండర్ 19 కేటగిరిలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైందని గురుకుల బాలికల సైనిక కళాశాల ప్రిన్సిపల్ జూపల్లి రేణుక ఓ ప్రకటనలో తెలిపారు. ఘట్‌కేసర్ అంకుషాపూర్ లోని గురుకుల బాలికల సైనిక కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న సృజన జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. గతేడాది అక్టోబర్ లో 10 నుండి 12 వరకు మహబూబ్ నగర్ లో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ మహబూబ్ నగర్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో సృజన ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ లో ఈనెల 19 నుండి ప్రారంభం కానున్న జాతీయస్థాయి పోటీలకు సృజన వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు సృజన ఎంపిక అవడం పట్ల ప్రిన్సిపల్ రేణుక హర్షం వ్యక్తం చేస్తూ పీఈటి నవనీతను అభినందించారు.



# నియోజకవర్గ అభివృద్ధికి కంకణం కట్టుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

## ఎమ్మెల్యే కసిరెడ్డి దంపతులను సత్కరించిన ఏఎంసి మాజీ చైర్మన్ దంపతులు, కాంగ్రెస్‌నేతలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 18): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం 2014లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా ప్రస్తుత సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఆలిండియా కాంగ్రెస్‌కమిటి కార్యదర్శి డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపొందినప్పటికి అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో విపక్ష ఎమ్మెల్యేగా ఆశించిన అభివృద్ధి చేయలేకపోయినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. కాని ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి అహర్నిషలు పాటుపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం హైద్రాబాద్ కర్మాన్‌ఘాట్ ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి, ఆయన సతీమణి మాధవిరెడ్డిలను పూజల అనంతరం డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి, నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్, జఠావత్ లాలునాయక్, ఎల్.ఎన్.రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, చంపాపేట్ కాంగ్రెస్ నాయకులు నల్లా రఘుమారెడ్డి, మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆయన సతీమణి మాధవిరెడ్డిలను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు బికెఆర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో రెండు పర్యాయాలు బిఆర్‌ఎస్ మద్ధతుతో శాసనమండలి సభ్యులుగానే కాకుండ ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి అనునిత్యం ప్రజాహితానికి పరితపిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డికి రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్గంలో సముచిత స్థానం దక్కుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను సత్కరించినవారిలో కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, పలువురు సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నట్లు ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి వివరించారు.

# క్రీడాకారులంతా తమలోని సత్తాను చాటి ఉన్నతస్థానాలకు చేరుకోవాలి

- నందిగామలో స్వామివివేకానంద జయంతోత్సవాల్లో భాగంగా యువతకు క్రీడాపోటీల ఏర్పాటు
- ముఖ్య అతిధిగా హాజరై పోటీలను ప్రారంభించిన జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 18): గ్రామీణ క్రీడాకారులంతా తమలోని సత్తాను చాటి జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లో రాణించాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్ కోరారు. ప్రతిభకలిగిన క్రీడాకారులందరికి తమవంతు సంపూర్ణ సహకారంతో పాటు ప్రోత్సాహం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నందిగామ మండల కేంద్రంలో స్వామి వివే కానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని యువజన నాయకులు దాసరి శ్రీశైలం యాదవ్, నరేష్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో అండర్-17 విభాగంలో బాలురకు క్రీడాపోటీలు ఏర్పాటుచేశారు. ఈ పోటీలకు జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్ , యువసత్తా లక్ష్మణ్‌కుమార్‌లు ముఖ్య అతిధులుగా హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి బాలురకు వాలీబాల్, షాట్‌పుట్, 100 మీటర్ల పరుగుపందెం, స్కిప్పింగ్ క్రీడల పోటీలను ప్రారంభించారు.సాయంత్రం జరిగిన కార్యక్రమంలో వాలీబాల్ పోటీల్లో విజేతగా నిలిచిన నందిగామకు చెందిన దుర్గాప్రసాద్ జట్టు ప్రథమ బహుమతికి, ఇన్ముల్‌నర్వకు చెందిన జట్టు ద్వితీయ బహుమతిని కైవసం చేసుకోగా ఈట గణేష్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. అదేవిధంగా షాట్‌పుట్‌లో కుమార్, పరుగుపందెంలో జశ్వంత్, స్కిప్పింగ్‌లో అఖిల్‌లు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దార సురేష్. ఎర్రగారి స్వామి, నర్సింహ్మా, నవీన్, పిఈటి శ్రీకాంత్, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన దివంగత ఎన్టీఆర్

★జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య, ఇంద్ర కంటి రవీందర్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 18): సంక్షేమం, అభివృద్ధి పథకాలతో గత చరిత్రను మార్చిన బడుగబలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని నాయకులు ఎగ్గిడి సత్తయ్య,బీజేపీ మండల ఉపాధ్యక్షులు ఇంద్రకంటి రవిందర్ గౌడ్‌లు కొనియాడారు. ఎన్టీఆర్ 30 వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో ఎన్టీఆర్ అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన ధీరోదాత్తుడు ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన గొప్ప నాయకుడన్నారు.తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో వెలుగెత్తిన మహనీయుడు రామారావు అని పేర్కొన్నారు.ఆనాడే రెండు రూపాయలకు కిలో బియ్యం, భద్రత పెన్షన్లు, పక్కాఇళ్ల నిర్మాణం, రైతులు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక పరిపాలన ప్రజల వద్దకు తీసుకరావడం, సాగు,తాగు నీరు వంటి ప్రాజెక్ట్‌లను చేపట్టారని తెలిపారు. మానవతావాది సంక్షేమ పథకాలతో నిరుపేద కుటుంబాలలో వెలుగు నింపిన గొప్ప నాయకులని, బడగు బలహీన వర్గాలకు రాజకీయాలలో భాగస్వామ్యం కల్పించిన మహనీయులని అన్నారు.పేదల జీవితాలను మార్చిన యుగపురుషుడు ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పని చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో బొమ్మరాజు మల్లేష్,యాదయ్య, సంగి బాల్‌రాజ్, జంగని కృష్ణ,గాదే సత్యనారాయణ, అజయ్‌కుమార్, అంజయ్య,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వైష్ణవి దేవి ఆలయం సందర్శించిన మణికొండ వాసులు



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 18): మణికొండ మున్సిపల్‌లోని మణికొండ క్వార్టర్స్ నివాసి భానుచందర్ మరియు భక్తజన స్నేహ బృందం దన్పాల్‌రెడ్డి, హరనాథ్, మహేష్‌రెడ్డిలు కలిసి కట్టుగా జమ్మూ కాశ్మీర్‌లోని కత్రా పట్టణానికి సమీపంలోని త్రికూట పర్వతంపై సహజ సిద్దమైన పవిత్ర గూహాలో ఉన్న వైష్ణవ దేవి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ శక్తి స్వరూపిణి అమ్మవారు మూడు పిండాలుగా సృష్టి, స్థితి, లయ కారకులైన మహసరస్వతి, మహల క్ష్మీ, మహకాళి రూపాలలో పూజలందుకోవడం విశేషం అన్నారు. భక్తులకు ఒక ఆద్యాత్మిక అనుభవంగా మిగిలిపోతుందని, ఈ ఆలయాన్ని పాండవులు కూడా సందర్శించారని స్థల పురాణం చెపుతుందని అన్నారు.

# నల్లపోచమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమం



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 18): పుష్యమాసం చివరి అమావాస్య కావున ఆదివారం అత్యంత ప్రాముఖ్య పర్వకాలంగా గుర్తింపు పొందిన సందర్భంగా ఆదివారం మానవత్వం, దయ, సేవ, దానదర్మాల పరాకాష్టను ప్రతిబింబించే పవిత్ర సందర్భంగా ప్రతి నెల పుప్పాలగూడ పోచమ్మ ఆలయంలో కమిటి తరపున జరుపుతున్న అన్నప్రసాద వితరణతో పాటు శివాజినగర్‌లో గల నల్లపోచమ్మ దేవాలయంలో దండ్ల హరిప్రియ రాజేశ్‌కుమార్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారాం దూళిపాళ, గుట్టమీది నరేందర్, రాజుకుమార్, కుమార్‌గౌడ్, కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది రమేష్, మోహన్‌సింగ్, రాజేష్,సుమన్, బహదూర్‌సింగ్, శ్రీశైలం, వెంకటేశ్, నవీన్, అందె లక్ష్మణ్‌రావు, యాలల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, జైరామ్, బొడ్డు శ్రీధర్, బిందు తదితరులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 18): నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం షాద్‌నగర్ ఎంపి శేషయ్యనగర్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కమ్మ సేవా సమితి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా కమ్మ సేవా సమితి అధ్యక్షులు, ముఖ్య సలహాదారు గూదె వసంతరావు మాట్లాడుతూ ఎన్టీఆర యుగపురుషుడని ఆయన ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉన్నాడన్నారు. సినిమాల్లోనే కాకుండా నిజజీవితంలో కూడా ప్రజల మన్నన లు పొందిన నిజమైన హీరో ఎన్టీఆరేనని గుర్తుచేశారు. రాజకీయాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు ఎంతో మందికి వెన్నుదన్నుగా నిలిచాయన్నారు. బీసీల్లో చైతన్యం తే వడానికి ఆయన చేసి కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మసేవాసమితి నాయకులు కొర్రపాటి శ్రీనివాసరావు, బండారుపల్లి నాగేశ్వరరావు, వట్టికొండ ఏరయ్య, కట్టా హరి, పేరం హరి, పేరం అనిల్, మలినేని సాంబశివరావు, పాతూరి బ్రహ్మయ్య, పాతూరి సత్యనారాయణ,పాతూరి రఘు,మలినేని శ్రీను, గూదె మనిష్, గూదె మస్తాన్‌రావు, నువ్వుల నాగేశ్వరరావు, కొత్త ప్రభాకర్, యర్రగుంట్ల శ్రీనివాస రావు, వెంకటేశ్వర రావు, మల్లేశ్వర రావు, శాంతి, పూర్ణ, రమేశ్, శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మణ సేవా సంఘం సమాఖ్య ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు సన్మానం



**కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 18):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బ్రహ్మణ సర్పంచ్‌లను బ్రహ్మణ సేవా సంఘం సమాఖ్య కొడంగల్, శంకర సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. ఆదివారం స్థానిక నగరేశ్వరస్వామి ఆలయంలో వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ మండలం చిన్ననందిగామ సర్పంచ్ కరణం దత్తాత్రేయ రావు, దౌల్తాబాద్ మండలం బాలంపేట్ సర్పంచ్ ప్రమోద్‌రావు, యాలాల్ మండలం దేవనూర్ సర్పంచ్ రేణుక కిషన్‌రావు, పరిగి మండలం రంగాపూర్ సర్పంచ్ మందాకిని అరవింద్‌రావు, పూడూరు గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు సతీశ్ దేశ్‌పాండేను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం శంకర సేవా సమితి నూతన సంవత్సరం క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మణ సేవా సంఘం సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోత్కుర్‌రాము, ప్రధాన కార్యదర్శి వైద్య ప్రభాకర్ శర్మ, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రామారావు దేశ్‌పాండే, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు సతీశ్, శంకర సేవా సమితి సభ్యులు కొడంగల్ అధ్యక్ష, కార్యదర్శులు, బ్రహ్మణ సేవా సంఘం సమాఖ్య కొడంగల్, వికారాబాద్, పరిగి, తాండూర్ నియోజకవర్గాల సభ్యులు పాల్గొన్నారు.

# అన్నదానం చేయడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలి

- అన్నదానం మహా గొప్పది
- ఏఎంసీ మాజీ ఛైర్మెన్ విఠల్ నాయక్ వెల్లడి



**తాండూరు, మేజర్ న్యూస్(జనవరి 18):** అన్నదానం చేయడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని అన్నదానం మహా గొప్పది అని తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మరియు కట్ట మైసమ్మ ఆలయ గౌరవ అధ్యక్షుడు విఠల్ నాయక్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని పాత కుంట ఆదర్శ నగర్ లో గల కట్టమైసమ్మ ఆలయంలో ఆదివారం నాడు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పూర్ణ అమావాస్య రోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ...... శ్రీకట్టమైసమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని భక్తులు కోరుకున్న కోరికలు అమ్మవారు తీర్చే దైవం అని ఆయన అన్నారు. ఈ పూర్ణ అమావాస్య రోజు మూడు నదులు కలిసిన కొకట్ త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి దైవ దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సేవ కార్యక్రమాలు చేయడం తోపాటు ముఖ్యంగా అన్నదాన కార్యక్రమం చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రకాష్,నర్సింహులు, వేణుగోపాల్,నరేష్,నవీన్,సుధాకర్,అంజిలయ్య,పాపయ్య,ఆలయ అర్చకులు,రిటైర్డ్ ఉద్యోగి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

- నిజమైన దేశభక్తుడు బాబాసాహెబ్ అంబేద్కర్
- 206వ వారం జ్ఞానమాల కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా హాజరైన రాష్ట్ర బీజేపీ నాయకులు, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి
- వైభవంగా మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ ఆధ్వర్యంలో నిర్వహణ





**కీసర, మేజర్ న్యూస్,(జనవరి 18):** భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని దేశ ప్రజలకు ప్రజాస్వామ్య బద్ధమై, సమానత్వంతో కూడిన భారత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర బిజెపి నాయకులు బోగారం గ్రామ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ తన జీవిత కాలంలో ఎదుర్కొన్న అనేక అవమానాలను, అస్పృశ్యతను రూపుమాపేందుకు దేశ ప్రజలందరికీ సమానత్వంతో కూడిన చట్టాలను పొందుపరిచి ఓటు అనే ఆయుధంతో ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించాడని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాల ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్న కీసర మండల సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవలను ప్రశంశిస్తూ విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆదివారం 206వవారం జ్ఞానమాల కార్యక్రమంకు కీసర మండల అంబేద్కర్ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా బోగారం గ్రామ మాజీ ఎంపీటీసీ, రాష్ట్ర బీజేపీ నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరైయ్యారు. అంబేద్కర్ విగ్రహంకు జ్ఞానమాల సమర్పించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా అతిధికి మండల కమిటీ సభ్యులు జ్ఞాపికను అందించి సన్మానించారు. కార్యక్రమంలో మండల అంబెద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బత్తుల ఆంజనేయులు, పులిపాక తిరుపతి, బొల్లి మహేష్, ముఖ్య సలహాదారులు దాయార బాల్ నర్సింహ, జిల్లా భాజపా నాయకులు గుండెబోయిన ఐలయ్య, మండల బిజెపి ఉపాధ్యక్షులు ఊట్కూరు పవన్ గౌడ్, బీఆర్ఎస్ కీసర గ్రామశాఖ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, మాజీ కీసర వార్డు సభ్యులు శీలం మల్లేష్, మాజీ అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు చినింగని యాదగిరి, మాజీ అంబేద్కర్ సంఘం ప్రదాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, మాజీ ఉపాధ్యక్షుడు మంచాల జగన్నాధం, మాజీ కోశాధికారి కానుకుంట్ల శ్యామ్ కుమార్, మాజీ సంయుక్త కార్యదర్శి గంగి సుధాకర్, తుడుం బాల్ రాజ్, బొల్లి వీరేశం, మొరుగు మహేష్, బీజేపీ కీసర గ్రామశాఖ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ రెడ్డి, బోగారం గ్రామశాఖ అధ్యక్షుడు దుర్గం వేణు గోపాల్ , ఎస్సి మోర్చా కీసర మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు పండుగ మురళి, సీనియర్ బిజెపి నాయకులు తిప్పోజి బాలచారి, దుర్గం వెంకటేష్ యాదవ్ , మండల మాజీ అంబేద్కర్ సంఘం మెడ్చల్ జిల్లా సూర్య పత్రిక స్టాఫర్ పన్నాల బాల్ రెడ్డి, పీపుల్ వార్ పత్రిక విలేకరి తుడుం బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాంబండ ఆలయానికి పోటెత్తిన భక్తులు



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 18):** ఆదివారం అమావాస్యను పురస్కరించుకొని కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పాండు శర్మ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుండి రాత్రి వరకు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ చర్యలు చేపట్టారు.

## సీనియర్ అకౌంటెంట్ శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**చౌడాపూర్,మేజర్ న్యూస్( జనవరి 18):** చౌడాపూర్ మండల పరిధిలోని భజ్జ్య నాయక్ తాండకి చెందిన శ్రీనివాస్ గ్రూప్ – 3 పరీక్షల్లో సీనియర్ అకౌంటెంట్ గా సత్తా చాటి తాండూర్ లో విధులు నిర్వహించడానికి శుక్రవారం రోజు నగరంలోని శిల్పకళ వేదికలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సీనియర్ అకౌంటెంట్ గా నియామక పత్రం అందుకున్నా సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన విద్యార్థి శ్రీనివాస్ కు చౌడాపూర్ మండల ఎస్టీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ నాయకులు రామచందర్ నాయక్,శివరాం నాయక్,శ్రీనివాస్ నాయక్,తుకారాం నాయక్,రవి నాయక్,భాస్కర్ నాయక్,యువజన సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నవంద్గిలో ఘనంగా గ్రామదేవత ఊరడమ్మ జాతర ఉత్సవాలు

గ్రామాన్ని రక్షించే బాధ్యత

నీదే అమ్మ అంటూ వేడుకున్న భక్తులు



**బషీరాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 18):** బషీరాబాద్ మండల పరిధిలోని నవంద్గి గ్రామంలో ఆదివారం మహిళలు గ్రామ దేవత ఊరడమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. డప్పు వాయిద్యాలతో ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, అన్నదానాలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల ఐక్యతను, సంప్రదాయాన్ని ప్రతిభింబిస్తూ వైభవంగా బోనాలు జరిగాయి. భక్తులు ధూప దీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.



# కాలెకు- కౌంటర్...

## అటు ఇటు కానీ కాలె యాదయ్యా ఖబడ్దార్ ....



- నువ్వు ఏ పార్టీ ఎమ్మెల్యే ఓ చెప్పుకోలేని దద్దమ్మవు
- నేను నికాస్ అయిన కాంగ్రెస్ పార్టీ నాయకుని
- నేను మామూలు తీసుకున్నట్టు ఆధారాలు ఉంటే బహిరంగంగా బయట పెట్టు
- నిరాధారమైన ఆరోపణలు చేస్తే నీకు షాబాద్ ఘటనలు పునరావృతం అయితాయి
- నిరూపించకపోతే చేవెళ్ల అంబేద్కర్ విగ్రహం ముందు ముక్కు నేలకు రాయాలి
- పార్టీ అధిష్టానాన్ని గౌరవించి ఇన్ని రోజులు ఓపిక పట్టా
- దమ్ముంటే నువ్వు ఏ పార్టీ ఎమ్మెల్యే ఓ ప్రజల ముందు చెప్పు
- పదవులపై యావ చావక మొయినాబాద్ మున్సిపాలిటీ పై కన్నేసిండు.. ఎస్సీ రిజర్వేషన్ నీ అబ్బ జాగిరా
- రిజర్వేషన్ ఉన్నచోట ఎస్సీ నాయకులకు అన్యాయం చేస్తే ఊరుకోం
- చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తామేన బీమ్ భరత్

మొయినాబాద్ మేజర్ న్యూస్( జనవరి 18 ) మామూళ్ల ఆరోపణలపై మీడియా సాక్షిగా చివరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా భీం భరత్ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు బహిరంగ సవాల్ విసిరారు ఆదివారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజిత్ నగర్ లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తనపై మామూళ్ల వసూళ్లకు పాల్పడుతున్నానని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు నేను ఎవరి దగ్గర తీసుకున్నాను నువ్వు మామూళ్లు ఎక్కడ-ఎప్పుడు ఇచ్చావో చెప్పాలి చెప్పాలన్నారు లేదంటే చేవెళ్ల అంబేద్కర్ విగ్రహం ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి. డిమాండ్ చేశారు

లేదంటే ఇటీవల షాబాద్ లో ఎదురైన ఘటనలే ప్రతి చోట చూస్తావని హెచ్చరించారు.కాంగ్రెస్ పెద్దలు నాకు ఇచ్చిన హామీని గౌరవిస్తూ ఇప్పటివరకు కాలే యాదయ్య చేవెళ్లలో చేసిన అక్రమాలపై నోరు మూసుకున్నాను. కానీ ఇలాగే వ్యవహరిస్తే చేవెళ్లలో నువ్వు ఎట్లా తిరుగుతావో చూస్తానన్నారు

అటు ఇటు కానీ కాలే యాదయ్య నువ్వు ఏ పార్టీ ఎమ్మెల్యే ఓ చెప్పుకోలేని స్థితిలో ఉన్నావు మతిభ్రమించి చేవెళ్ల ప్రజలను తప్పుదోవ పట్టిస్తే నియోజకవర్గ ప్రజల నీ ఆయన హెచ్చరించారు ఎక్కడ రిజర్వేషన్ వస్తే అక్కడ కుటుంబ సభ్యులతో వాలిపోయే నువ్వు తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని నీచ నికృష్టమైన పనులు చేస్తూ నా గురించి మాట్లాడే అర్హత నీకు లేదన్నారు మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ ఎస్సీ రిజర్వేషన్ కావడంతో తన కొడుకును ఎనకపల్లి వార్డు నుండి పోటీకి దింపేందుకు ప్రయత్నం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు మొయినాబాద్ మున్సిపాలిటీలో ఎస్సీ నాయకులకు అన్యాయం చేసేందుకు మరోసారి కుట్ర చేస్తున్నాడన్నారు ఎస్సీ రిజర్వేషన్ అంటే నీ అబ్బ జాగీరా అంటూ ఘాటుగా స్పందించారు ఆయన నాపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన ఖండించారు

ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని, అధిష్టానం చర్యలు తీసుకుంటే అంగీకరిస్తానని భీం భరత్ తెలిపారు. అయితే చర్యలు లేకపోతే చేవెళ్లలో కాలే యాదయ్య ఎలా తిరుగుతాడో చూస్తానని స్పష్టం చేశారు.

, కానీ ఇకపై పార్టీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న వేధింపులను సహించబోనని భీం భరత్ చెప్పారు. ప్రతిరోజూ నియోజకవర్గం నుంచి వంద మందికి పైగా ప్రజలు తన వద్దకు వచ్చి సమస్యలు చెబుతుంటారని, అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు.గతంలో తనకు సంబంధం లేని సంఘటనను ఆసరాగా చేసుకుని కాలే యాదయ్య తనపై పీడీ యాక్ట్ సహా అనేక కేసులు పెట్టించి తనను చంపేందుకు కుట్రలు చేశాడని భీం భరత్ సంచలన ఆరోపణలు చేశారు. ప్రజల దయ, ఆశీర్వాదాలతోనే తాను ప్రాణాలతో బయటపడ్డానని అన్నారు.

## రావిర్యాలలో ఆర్పిఎల్ క్రికెట్ పోటీలు

- మొదటి బహుమతి నీ రావిర్యల రేంజర్ దక్కించుకుంది
- రెండవ బహుమతి నీ రావిర్యల రౌడీ బాయ్స్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:18): చౌదరి గూడెం మండల పరిధిలోని రావిర్యల లో అర్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నాడు ముగింపు జరిగింది. గ్రామములో నే 4 జట్లులుగా ఏర్పడి.1, రావిర్యల రేంజర్స్ గా, 2. రావిర్యల రౌడిబైస్ గా,3. రావిర్యల ఫైటర్స్ గా, 4 రావిర్యల వారియర్స్ జట్టు లు గా ఏర్పడి నట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు తెలిపారు. రాజు మాట్లాడుతూ ఈ పోటీలో మొదటి విజేతలుగా నిలిచిన రావిర్యల రేంజర్స్ దక్కించు కున్నదని రాజు తెలిపారు. మన గ్రామములో నీ యువత ముందుకు వచ్చి పట్టుతో క్రీడల్లో రాణించ లని ఆయన సూచించారు. నేను యువత కు ముందుంటానని ఆయన తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ ధీమా నిలయా మాట్లాడుతూ ఈ రోజు నుండే యువత ముందుకు వచ్చి పట్టుతో అన్ని రంగాలలో క్రీడల్లో కానీ అభివృద్ధి కార్యక్రమాల లొ పాల్గొ నీ ముందుకు తీసుకెళ్తానని సర్పంచ్ నీలయ్య తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలి వేంద్రం పల్లి రాజు, గ్రామ సర్పంచ్ ధీమా నిలయా చేతుల మీదుగా మొదటి బహుమతి నీ రావిర్యల రేంజర్స్ జట్టుకు 20 వేల రూపాయల ను అందజేశారు. రెండవ బహుమతి నీ ఉప సర్పంచ్ జంగయ్య అశోక్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎదిర మాజీ ఎం పి టి సి రపోల్ బాల్ రాజు, గ్రామ పెద్దలు వీరన్న, గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బస్కర్, రామకృష్ణ, వెంకటయ్య, వార్డు సభ్యులు గవ్వల మహేందర్, శ్రీ సేయిలం, జగన్, నర్సింహులు, కావాలి ఆంజనేయులు, చేంద్రయ్య లు తదితరులు పాల్గొన్నారు.

## రావిర్యాలలో శ్రీ సోమలింగేశ్వర గుడిలో అమావాస్య రోజున ప్రత్యేక పూజలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(జనవరి:18): రావీర్యాల లో ఆదివారం నాడు అమావాస్య రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమ లింగేశ్వర స్వామి దేవాలయములో పూజారి గంట మఠం ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, ఆలయ ప్రదక్షిణలు, నిర్వ ఇంచారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, గ్రామ సర్పంచ్ ధీమా నిలయా, ఉప సర్పంచ్ జంగయ్య, రవికుమార్, శివ కుమార్, వీరన్న, ఆంజనేయులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 18) పట్టణ కేంద్రంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. వేడుకలను పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో నాయకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ మాజీజెడ్పి వైస్ చైర్మన్ బాలాసింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, గుర్రం కేశవులు, మానయ్య, మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ,ఖాదర్, శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, హలీం, నాసర్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**జిల్లెల్లగూడ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 18):ఇటీవల అనారోగ్యానికి గురైన మామిడి సుదర్శన్ రెడ్డిని మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదివారం జిల్లెల్లగూడలోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు.

సబితా ఇంద్రారెడ్డి సుదర్శన్ రెడ్డికి మనోధైర్యం కల్పిస్తూ, బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సీనియర్ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయకులు భూపేష్ గౌడ్, శ్రీను నాయక్, సునీత బాలరాజ్, నరసింహారెడ్డి, మల్లారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సోషల్ మీడియా సభ్యులు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడే మహాపాదయాత్రకు శివ స్వాములు..

**- గురుస్వామి కమ్మరి భుపాలచారి - సోమవారం ఉదయం లక్ష్మీదేవి పల్లి నుండి ప్రారంభం**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:18): మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి నుండి ప్రారంభం కానుంది అని గురు స్వామి భూపాలచారీ తెలిపారు. ఈ మహాపాధయత్రకు 500 మంది శివ స్వాములతో వెళ్తున్నట్టు ఆయన తెలిపారు. సోమవారం నాడు ఉదయం నుంచి శ్రిశ్రిలం వరకు మహా పాద యాత్ర చేస్తున్నామని గురుస్వామి కమ్మరి భూపాల చారి తెలిపారు. ఈ కార్యక్రమములో కొండి యాదయ్య స్వామి, గంగారమకృష్ణ స్వామి, యాదవరెడ్డి స్వామి, నర్సింహులు స్వామి, బుగ్గయ్య స్వామి, గంపనర్సిములు స్వామి, అంజి, వీరేందర్ తదిర స్వాములు వెళ్తున్నట్టు గురుస్వామి కమ్మరి భూపాల చారి తెలిపారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం..



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 18):** క్రీడలతోనే మానసికోల్లాసం, శారీరక దృఢత్వం పెంపొందిస్తుందని ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్క క్రీడాకారుడు గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## జాకీర్, చోటు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 విజేత బొంపల్లి టైగర్ టీం



**దోమ, మేజర్ న్యూస్ (జనవరి 18):** జాకీర్, చోటు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 బొంపల్లి లో 8 రోజులపాటు కొనసాగడం జరిగింది. దోమ ఎస్సై వసంత్ జాదవ్ టాస్ వేసి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములు సమానంగా స్వికరించాలని ఆటలు ఆరోగ్యానికి ఎంతగానో దోహద పడుతాయని ఎలాంటి సంఘటనలు జరగకుండా ఆర్గనైజర్స్ చూసుకోవాలని తెలిపారు. ఈ సీజన్లో బొంపల్లి టైగర్ టీం విజేతగా గెలుపొందడం జరిగింది. రన్నర్ గా బొంపల్లి రైసర్ టీం నిలిచారు. ఈ టోర్నమెంట్కు ఆర్గనైజర్స్ గా ముబెర్, సల్మాన్, పహిమోద్దీన్, రియాజ్, ముక్తార్, పరీద్ టోర్నమెంట్ను కొనసాగించారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి



**దోమ, మేజర్ న్యూస్ (జనవరి 18):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి ఈ సందర్భంగా దోమ మండల పరిధిలోని దొంగ ఎంకేపల్లి గ్రామం లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం నాడు కమ్మరి కృష్ణ స్వామి చేవెళ్ల పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఆయనతో పాటు టీడీపీ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం:వజ్రేష్ యాదవ్

- సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి పునాది : మలిపెద్ది సుధీర్ రెడ్డి
- దోపిడీ దారులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు
- అన్ని వార్డులు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలి : హరివర్ధన్ రెడ్డి





**శామిర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 18):** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని మూడు మున్సిపాలిటీలను గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా అందిస్తామని మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం అలియాబాద్ మున్సిపాలిటీలోని శుభం గార్డెన్‌లో మూడుచింతలపల్లి, అలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు సంబంధించిన ముఖ్య శ్రేయణులతో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం అలియాబాద్ అధ్యక్షుడు తునికి రమేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల వ్యవధిలో ప్రజలకు నేరుగా మేలు చేసే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ముఖ్యమంత్రి సహాయ నిధి, గృహజ్యోతి పథకం, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ వంటి పథకాలు



విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. అలాగే మున్సిపాలిటీల్లో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, ప్రజలకు నేరుగా ఉపయోగపడే సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ విజయానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసమే పార్టీకి అతిపెద్ద బలమని అన్నారు.

**దోపిడీ దారులను తరిమికొట్టాలి:**

ఇక్కడి ప్రజల ఓట్లతో గద్దెనెక్కి, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ఈ ప్రాంతాన్ని దోచుకున్న దోపిడీ దారుల భరతం పట్టాలని వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ధనస్వామ్యంతో ఓటర్లను మభ్యపెట్టేందుకు పగటి వేషాలు వేసుకుని ప్రజల్లోకి వచ్చే వారిని ప్రజలు తగిన విధంగా తిప్పికొట్టాలని కోరారు.

**అన్ని వార్డులు గెలవాలి:**

టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, మూడు మున్సిపాలిటీల్లోని ప్రతి వార్డును గెలిచేలా కార్యకర్తలు ఇప్పటి నుంచే సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు. మూడు మున్సిపాలిటీల్లో మెజారిటీ వార్డులను కైవసం చేసుకుని చైర్మన్, వైస్‌చైర్మన్ పీఠాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబులకు కానుకగా అందిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఇప్పటి నుంచే వార్డు అభ్యర్థుల వివరాలను సేకరించి, గెలుపు సాధించే అభ్యర్థులకే పార్టీ తరపున అవకాశం కల్పిస్తామని తెలిపారు. టికెట్ ఎవరికొచ్చినా పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు ముజీబుద్దిన్, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మేడ్చల్ జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బీ–బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, ఎల్లంపేట్ మున్సిపల్ అధ్యక్షుడు విఘ్నేశ్వర రెడ్డి, మూడుచింతలపల్లి అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్‌తో పాటు మూడు మున్సిపాలిటీల మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ మంత్రి,ఎమ్మెల్యే సభితా రెడ్డిని మర్యాదపూర్వకగా కలిసిన సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ

- సభితారెడ్డి,కార్తీక్ రెడ్డిలతో సన్మానం పొందిన కోలుకుంద సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ





**మోమిన్‌పేట్,మేజర్ న్యూస్( జనవరి18):** మాజీ హోంశాఖ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ లు మర్యాదపూర్వకంగా కలిసి ఆమె ఆశీస్సులు పొంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ హోం మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సభితా రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా కోలుకుంద సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యావంతురాలు కరణం కీర్తి రామకృష్ణ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. అలాగే రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె కోరారు. మీకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ తన సహాయ సహకారాలు ఎల్లవేళలా మీకు ఉంటాయని ఆమె తెలిపారు. అనంతరం రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్టోళ్ల కార్తీక్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**యాలాల,మేజర్ న్యూస్(జనవరి 18):** మండల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను అచ్యుతపూర్ గెట్ దగ్గర పక్క సమాచారంతో పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను డ్రైవర్ శ్రీనివాస్ అదుపులోకి తీసుకున్నారు. ఇసుక రవాణాకు అవసరమైన అనుమతులు,పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి యాలాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు. ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి హెచ్చరించారు.

## ట్రాఫిక్ రూల్స్ బోర్డ్స్ ఏర్పాట్లు చేయాలి



**దోమ, మేజర్ న్యూస్ (జనవరి 18):** గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళలో ట్రాఫిక్ రూల్స్ గోడ రాతలు శాశ్వత బోర్డులు ఏర్పాటు చేయాలనీ దోమ మండల సర్పంచు ల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి పోలీస్ రవాణా శాఖ అందుకరులకు విజ్ఞప్తి చేసారు. ఆదివారం దోమ బస్టాండ్ దగ్గర దోమ పోలీస్ ల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ–ట్రాఫిక్ రూల్స్ విషయం పై వాహన దారులకు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ సర్పంచ్ రాజిరెడ్డి సైతం పలు సూచనలు చేసారు. ప్రమాదాల నివారణకు పోలీస్ డిపార్ట్మెంట్ తీసుకుంటున్న అనేక చర్యల్లో భాగంగా ప్రధాన కూడళ్ళలో గోడ రాతలు బోర్డ్స్ లాంటివి ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ముక్యంగా సెల్ ఫోన్ వాడుతు వాహనాలు నడిపించే వారిపై చలన్లు డ్రైవింగ్ లైసెన్స్కు పాయింట్స్ కాకుండా కఠిన చర్యలు తీసుకు రావాలన్నారు. హెడ్ కానిస్టేబుల్ స్టేబుల్ భీమ్ రెడ్డి, సైతం వాహన దారులకు ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేశారు.

## నేటి నుంచి వచ్చేనెల 27 వరకు..

# స్వర్ణభారతి ట్రస్టులో కొత్త సర్పంచ్‌లకు ట్రైనింగ్




పంచాయతీ కార్యాలయం

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 18) : ఇటీవలే కొత్తగా సర్పంచ్‌లుగా ఎన్నికైన సర్పంచ్‌లకు నెల 19 నుంచి వచ్చేనెల 27వ తేది వరకు ఐదు విడతల్లో శిక్షణ ఇవ్వనన్నట్లు జిల్లా పంచాయతీ అధికారి సురేషన్ మోహన్ తెలిపారు. శంషాబాద్‌లోని స్వర్ణభారత్ ట్రస్టు ముచ్చింతల్‌లో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా సర్పంచ్‌లు హాజరు కావాలని ఆయన తెలిపారు.

మొదటి విడతలో..మొదటి విడతలో 109 మంది సర్పంచ్‌లకు ఈనెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నారు. షాబాద్ మండలంలోని 41 మంది పంచాయతీ సర్పంచ్‌లకు, మొయినాబాద్‌లోని 19, చేవెళ్లలోని 25, శంకర్‌పల్లి మండలంలోని 24 మంది సర్పంచ్‌లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు.

రెండో విడతలో..రెండో విడతలో ఫిబ్రవరి 3వ తేదీనుంచి 7వ తేదీ వరకు103 మంది సర్పంచ్‌లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. మాడ్గుల మండలంలోని 34, ఆమనగల్లులోని 13, తలకొండపల్లి మండలంలోని 32, కడ్తాల్ మండలంలోని 24 మంది సర్పంచ్‌లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు.

మూడో విడతలో..

మూడో విడతలో ఫిబ్రవరి 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు 113 మంది సర్పంచ్‌లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ఇందులో కందుకూరు మండలంలోని 35, నందిగామ మండలంలోని 19, మహేశ్వరం మండలంలోని 30, కేశంపేట మండలంలోని 29 మంది సర్పంచ్‌లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు.

నాల్గో విడతలో..

నాల్గో విడతలో 105 మంది సర్పంచ్‌లకు ఫిబ్రవరి 17వ తేది నుంచి 21వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నారు. ఫరూక్‌నగర్ మండలంలోని 47, కొత్తూరు మండలంలోని 12, కొందుర్గు మండలంలోని 22, జిల్లేడు చౌదరిగూడ మండలంలోని 24 మంది సర్పంచ్‌లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు.

ఐదో విడతలో..రెండో విడతలో 96 మంది సర్పంచ్‌లకు ఫిబ్రవరి 23వ తేది నుంచి 27వ తేది వరకు శిక్షణ ఇవ్వనున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లో 14, ఇబ్రహీంపట్నంలో 14, మంచాలలో 23, యాచారంలో 24, శంషాబాద్‌లోని 21 మంది సర్పంచ్‌లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు.



# గెలుపు గుర్రాలకే టికెట్లు

- బలప్రదర్శనలు చూపి లాభంలేదు
- నిజాయితీ, అవినీతి రహిత పాలనే మా బలం
- రెండేళ్ళలో అభివృద్ధిని పరుగులు పెట్టించాం
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 18): మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజల్లో మంచి పేరు ఉండి, నమ్మకం ఉన్న వ్యక్తులకే టికెట్లు కేటాయించడం జరుగుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలనలో ప్రజలు కోరుకున్న వారే పాలకులుగా ఉంటారని, ప్రజల కోసం కష్టపడి పనిచేసే వారికే కాంగ్రెస్ పార్టీ టికెట్ అందిస్తుందన్నారు. కొంతమంది నాయకులు తమ ఉనికిని చాటేందుకు బలప్రదర్శనలు వంటి ప్రయత్నాలు చేయడం వృదా ప్రయాసన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో బలప్రదర్శనలను పరిగణలోనికి తీసుకోమన్నారు. కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన వారిని గుర్తిస్తామన్నారు. మున్సిపల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పిటిసిలు, ఎంపిపిలతో పాటు పార్టీ నాయకులతో కూడిన కమిటీ ఉంటుందన్నారు. అందరి ఆమోదం మేరకే గెలుపు గుర్రాలకు టికెట్లను కేటాయిస్తామన్నారు.

2.90 కోట్లతో పార్కులకు మహర్ధశ.

షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పార్కుల అబివృద్ధికి హెచ్ఎండిఏ ద్వారా ప్రతేక్యంగా నిధులు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపాలిటీలోని 10 పార్కుల సుందరీకరణ కోసం రూ.2.90 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఎంతో కాలంగా కాలనీల్లో వెలవెలబోతున్న పార్కులకు ఈ నిధులు కేటాయించడం ద్వారా మహర్ధశ పట్టనుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. అదేవిదంగా షాద్‌నగర్ పట్టణ ముఖ్య కూడలి నుండి అన్నారం వై జంక్షన్ వరకు ఏర్పాటు చేసిన బట్టర్‌ప్లై లైట్‌ల ప్రారంభంతో పాటు పరిగి రోడ్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

హెచ్ఎండిఏ నిధులతో అభివృద్ధి పనులు

నియోజకవర్గంలోని కొత్తూరు, కేశంపేట, కొందుర్గు మండలాల పరిధిలో సుమారు రూ.26 కోట్ల నిధులతో అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే తె లిపారు. కొత్తూరు మండలంలోని తిమ్మాపూర్ నుండి గూడూరు వరకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిటి రహదారి నిర్మాణం చేసిందన్నారు. కాలక్రమేనా సరైన మరమ్మత్తులు లేకపోవడంతొ రహదారి పూర్తిగా ధ్వంసమయ్యిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని సీఆర్‌ఆర్, హెచ్ఎండిఏ నిధుల నుండి రూ.14 కోట్ల నిధులతో తిమ్మాపూర్ నుండి గూడూరు మీదుగా నానాజిపూర్ వరకు డబల్‌రోడ్డు నిర్మాణం చేపట్టబోతున్నామన్నారు. అదేవిదంగా కొందుర్గు మండలంలోని ఆగిర్యాల నుండి కొల్లూరు వరకు రూ.10 కోట్ల నిధులతో బిటి రోడ్డు పనులు ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. కేశంపేట మండలం లోని పాటిగడ్డ గ్రామం పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉందన్నారు. ఆ గ్రామ రైతులు గ్రామానికి వచ్చే రహదారిలో నీటి కాలువ కారణంగా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్న విషయం తమ దృష్టికి తెచ్చారన్నారు. గ్రామస్థులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2.25కోట్ల నిధులతో హైలెవల్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ మహ్మద్‌అలీఖాన్ బాబర్, అగ్గనూరి విశ్వం, అగ్గనూరి బస్వం, రఘునాయక్, అందె మోహన్, కొందుర్గు మండల పార్టీ అద్యక్షుడు కృష్ణారెడ్డి, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నర్సింహ్మ యాదవ్, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, పాటిగడ్డ గామ సర్పంచ్ అఖిల్ రెడ్డి, నిర్దవెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్, పుట్టోనిగూడెం సర్పంచ్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపేట మున్సిపల్ ఎన్నికల్లో

# కార్యకర్తలే రథసారథులు

ఎంపీ ఈటల రాజేందర్



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 18)ః ఎల్లంపేట మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయానికి కార్యకర్తలే ప్రధాన బలమని, పార్టీ గెలుపు ఖాయమని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. ఎల్లంపేట సోను ఫంక్షన్ హాల్‌లో ఎల్లంపేట బీజేపీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బీజేపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని స్పష్టం చేశారు. ఎల్లంపేట మున్సిపాలిటీలోని మొత్తం 24 వార్డుల్లో బీజేపీ పటిష్ట స్థితిలో ఉందని, కార్యకర్తలు పూర్తి ఉత్సాహంతో పని చేస్తున్నారని తెలిపారు. ప్రజల్లో బీజేపీ పాలనపై సానుకూల అభిప్రాయం ఉందని, అందువల్ల ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ఈ ప్రాంతంలో గణనీయమైన అభివృద్ధి పనులు చేపట్టలేదని ఈటెల రాజేందర్ విమర్శించారు. అభివృద్ధి లేకుండా ఇప్పుడు మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. అలాగే, స్థానికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి గత రెండేళ్లుగా ప్రజల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ముగ్గుల పోటీలు, క్రికెట్ పోటీలు నిర్వహిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ ప్రజలకు వాస్తవాలు తెలుసని ఆయన అన్నారు.ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకుని స్వప్రయోజనాల కోసం మాత్రమే రాజకీయాలు చేస్తున్నారని, మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధిపై నిజమైన శ్రద్ధ చూపలేదని ఈటెల రాజేందర్ విమర్శించారు. ప్రజలు ఎవరికి ఓటు వేయాలో ఇప్పటికే నిర్ణయించుకున్నారని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు ఈటెల రాజేందర్ నాయకత్వంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, ఎల్లంపేట మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ విక్రం రెడ్డి, నరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, పాతూరి సుధాకర్, అసెంబ్లీ కన్వీనర్ నందా రెడ్డి,మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జ్ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి,మేడ్చల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజ హరినాథ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గౌరారం జగన్ గౌడ్, ఎల్లంపేట మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఎక్కల దేవి శ్రీశైలం యాదవ్, తలారి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లో రసాభాస

★ టోర్నమెంట్‌ను అర్ధాంతరంగా నిలిపివేసిన నిర్వాహకులు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 18)ః ఎల్లంపేట మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ నాయకులు యువతను ఆకర్షించేందుకు సిఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను మున్సిపల్ కార్యాలయ పరిధిలోని గ్రామాలలో ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాల యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆదివారం డబిల్‌పూర్, శ్రీరంగవరం గ్రామాల మధ్య ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. మ్యాచ్‌లో డబిల్‌పూర్ జట్టు విజయం సాధించింది. అయితే డబిల్‌పూర్ జట్టు తరపున మేడ్చల్ జీహెచ్ఎంసీ పరిధికి చెందిన యువకుడు అత్యధిక పరుగులు చేయడంతోనే జట్టు గెలిచిందని, ఎల్లంపేట మున్సిపల్ పరిధికి చెందిన యువకులే ఆడాల్సిన టోర్నమెంట్‌లో బయట ప్రాంతానికి చెందిన ఆటగాళ్లు ఎలా ఆడతారని శ్రీరంగవరం క్రికెట్ టీం కెప్టెన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ అంశం చిచ్చు పెట్టడంతో రెండు జట్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితి అదుపు తప్పుతుందన్న ఆందోళనతో టోర్నమెంట్‌ను అర్ధాంతరంగా నిలిపివేశారు. ఈ వ్యవహారంపై ఇతర పార్టీల నాయకులు స్పందిస్తూ, "ఎల్లంపేట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌లో నాయకుల తీరే గందరగోళానికి దారితీసింది. అనుకున్నదొకటి, జరిగినదొకటి" అంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# తాండూరులో పట్టపగలు దారుణం

- ఇంటిస్థలం కోసం తమ్ముడిని హత్య చేసిన అన్న
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు



తాండూరు, మేజర్ న్యూస్(జనవరి 18):తాండూరు పట్టణంలోని మాణిక్ నగర్ లో ఆదివారం నాడు పట్టపగలు దారుణ హత్య జరిగింది.ఇంటి స్థలం కోసం సొంత తమ్ముడిని అన్న దారుణంగా హత్య చేశాడు.మాణిక్ నగర్ కు చెందిన మోసిన్, రెహమాన్ ఇద్దరు అన్నదమ్ములు కొన్ని రోజుల నుండి ఇంటి ముందు ఉన్న స్థలం విషయంలో ఇద్దరి మధ్య తరచుగా గొడవలు జరుగుతున్నాయి.ఇందులో భాగంగానే స్థలం విషయమై ఆదివారం నాడు చర్చించుకుంటుండగానే ఇద్దరి మధ్య వివాదం మొదలై ఘర్షణ పడ్డారు.ఈ ఘర్షణలో తీవ్ర ఆగ్రహానికి గురైన మోసిన్ తన బావ మరిది సహాయం తో తమ్ముడైన రహిమాన్ పై కత్తితో విచక్షణ రహితంగా పొడిచాడు.దీంతో రక్త ప్రసవంలో మునిగితేలిన రహిమాన్ అక్కడికక్కడే మృతి చెందాడు.పట్టపగలే ఈ దారుణ హత్య జరగడంతో ఆ ప్రాంతం ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.విషయం తెలుసుకున్న తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.రహిమాన్ సోదరి షహారా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.నిందితున్ని వెంటనే పట్టుకొని అరెస్ట్ చేస్తామని తాండూరు డీఎస్పీ పేర్కొన్నారు.

# అక్రమ చొరబాట్లపై చర్యలు తీసుకోవాలి: అందెల శ్రీరాములు

▶▶ ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలని పిలుపు..

▶▶ బాలాపూర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో విస్తృత ప్రచారం..





బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 18): తెలంగాణ రాష్ట్ర భద్రత, సామాజిక సమతుల్యత, స్థానికుల జీవన విధానంపై అక్రమ చొరబాట్ల ప్రభావం పెరుగుతోందని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24న బాలాపూర్‌లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సహకారంతో, గణేష్ సేన ఆధ్వర్యంలో చేపట్టిన "జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్" కార్యక్రమంలో భాగంగా, శ్రీరాములు బాలాజీ టౌన్‌షిప్, సీ పీ ఎన్ ఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజలతో నేరుగా మాట్లాడి సభ ఉద్దేశ్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని, ముఖ్యంగా బాలాపూర్ మండల పరిధిలో అక్రమంగా రోహింగ్యాల నివసిస్తున్న వారిపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. నకిలీ పత్రాలతో వ్యవస్థలో కలిసిపోవడం వల్ల స్థానికుల హక్కులు, భద్రతపై ప్రభావం పడుతోందని, ఆయన అన్నారు. చట్టబద్ధమైన విధానంలో సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. హిందూ సమాజం తన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఐక్యంగా ముందుకు రావాలని, అయితే నిరసనలు శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 24న నిర్వహించనున్న ధర్మ రక్షణ సభకు అన్ని వర్గాల ప్రజలు, హిందూ సంఘాలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ టౌన్‌షిప్ ఫేజ్1, ఫేజ్2, సీ పీ ఎన్ ఆర్ కాలనీ ఫేజ్1, ఫేజ్2, బాలాజీ హిల్స్, శుభోదయ కాలనీ అధ్యక్షులు, కాలనీవాసులు, హిందూ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సేవలు మరువలేము : బండారి లక్ష్మారెడ్డి

- ఒక్క సిరా చుక్కతో లక్షలలాది మంది మనసుల్ని కదిలించే మహత్తరమైన కర్తవ్యం జర్నలిజం
- పక్షపాత ధోరణి లేకుండా వార్తలను అందించే నిష్పక్షపాతే జర్నలిస్ట్
- జర్నలిస్ట్ అంటే సమాజానికి దిక్సూచి, సత్యానికి ప్రతినిధి, ప్రజాస్వామ్యానికి కాపలాదారు
- ప్రజాస్వామ్యాన్ని రక్షించే జర్నలిస్టు పక్షాన నేనుంటా



ఉప్పల్, జనవరి 18 (సూర్య మేజర్ న్యూస్):ప్రతి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను సేకరించి వాటిని అధికారులకు, రాజకీయ నాయకులకు తెలియజేస్తూ, అభివృద్ధి కోసం ఆరాటపడే పాత్రికేయుల సేవలు మరువలేవన్నారు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి. ఈ నేపథ్యంలో పి సి డబ్ల్యూ నూతన సంవత్సర కాలమానమును, పి సి డబ్ల్యూ రాష్ట్ర కోఆర్డినేటర్ పాత్రికేయులు కీర్తి సంతోష్ రాజ్ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూవార్తలను సేకరించి, పరిశీలించి, విశ్లేషించి, ప్రజలకు నిజాయితీగా, స్పష్టంగా అందించే వృత్తే జర్నలిజమన్నారు. భావోద్వేగాలకు అతీతంగా, కేవలం వాస్తవాల ఆధారంగా పనిచేస్తూ, పక్షపాత ధోరణి లేకుండా వార్తలను అందించడం కోసం జర్నలిస్టు నిత్యం ఆరాటపడతాడంటూ కొనియాడారు.

విషయాన్ని లోతుగా విశ్లేషించి, మూలాలను ధృవీకరించి, నిజాలను బయటకు తీసుకురాగల సామర్థ్యం ఒక్క జర్నలిస్ట్ కు మాత్రమే ఉందన్నారు. ప్రమాదకరమైన పరిస్థితుల్లో కూడా ఏమాత్రం వెనుకాడకుండా, తమ లక్ష్యం కోసం నిరంతరం కృషి చేస్తారంటు అభినందించారు.

సంక్లిష్టమైన విషయాలను కూడా సామాన్యులకు అర్థమయ్యేలా సరళంగా చెప్పగలగడం, తమ గురించి కాకుండా, ప్రజల గురించి, వారి సమస్యల గురించి రాయడం, ప్రభుత్వాలను ప్రశ్నించడం, ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపి, జవాబుదారీగా ఉండేలా చేయడంలో జర్నలిస్టులో పాత్ర మరువలేనిది అన్నారు. నిజమైన జర్నలిస్ట్ అంటే సమాజానికి దిక్సూచని, సత్యానికి ప్రతినిధని, ప్రజాస్వామ్యానికి కాపలాదారని, సామాజిక బాధ్యతలను భుజం మీద పెట్టుకుని, అన్యాయాలను ఎదిరించి ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తాడని అలాంటి జర్నలిస్టులకు నేను ఎప్పుడూ అండగా ఉంటానని మాట ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు డాక్టర్ బి.వి. చారి, బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, ఈరెల్లి రవీందర్ రెడ్డి, పల్లి రాజ్ కుమార్ గౌడ్, కొంపల్లి రాజకుమార్, శనిగరం తిరుమలేష్ , పాండురంగారెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజాసేవే లక్ష్యంగా ఎన్టీఆర్ చూపిన మార్గాన్ని నేటి తరాలు అనుసరించాలి : శ్రీ రామోజీ శివకుమార్

**ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా వెంకటేశ్వరనగర్ డివిజన్‌లో ఘన నివాళులు**



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: గపురుషుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా 248వెంకటేశ్వరనగర్ డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కార్పొరేటర్ కంటెస్టెంట్ శ్రీరామోజు శివ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జోష్ణ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ,తెలుగువారి ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో నిలబెట్టిన మహానేత ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉందని పేర్కొన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా ఎన్టీఆర్ చూపిన మార్గాన్ని నేటి తరాలు అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాతూరి వెంకట్రావు, జిల్లా నాయకులు ఎన్.ఎస్. రాజు, వెంకటయ్య, సిద్ధయ్య, ఆంజనేయులు, రాంబాబు, భీం, నరసయ్య, నాగేశ్వరరావు, రవీందర్ రెడ్డి, బుగ్గయ్య, శ్రీనివాస రెడ్డి, సరోజమ్మ, అర్జున్, శ్రీధర్, తిమ్మప్ప, శేఖర్ రెడ్డి, వెంకటేష్, నర్సింహా, సీత, శ్రీనివాస్ టీఎస్ఎఫ్ జిల్లా నాయకులు సాయిరామ్, సందీప్, ఉత్తమ్, సిరాజ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సబితమ్మకు అయ్యప్ప స్వామి మహా ప్రసాదం అందజేత

ప్రియాంక గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు,సుబితా రెడ్డి ఆశీర్వచనాలు



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 18):మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహా ప్రసాదం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అందజేత కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ బీసీ సెల్ నాయకుడు రాళ్ల బండి కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి అయ్యప్ప స్వామి మహా ప్రసాదాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బీసీ సెల్ జనరల్ సెక్రటరీ రాళ్ల బండి కుమార్ గౌడ్, తన కోడలు ప్రియాంక గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సబితమ్మ ఆశీస్సులను తీసుకున్నారు.

సబితా ఇంద్రారెడ్డి ప్రియాంక గౌడ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమెకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం భక్తి, ఆత్మీయతతో పాటు సామాజిక సౌహార్దాన్ని ప్రతిబింబిస్తూ స్ఫూర్తిదాయకంగా సాగింది.

# బడంగ్‌పేట్‌లో టీచర్ అదృశ్యం

- ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం ఇవ్వండి
-మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన..



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 18): బడంగ్ పేట్ డివిజన్లోని టీచర్ అరుణ అదృశ్యమైన ఘటన మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బడంగ్‌పేట్, సీతా మెడోస్ రోడ్ నెం. 3లో నివసిస్తున్న అరుణ (58) దేవేందర్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ బడంగ్ పేట్ పాఠశాలలో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్య సమస్యలతో మానసికంగా బాధపడుతున్న ఆమె, ఇంతకుముందు ఎక్కడికి వెళ్లినా తెలిసిన వారి సహాయంతో తిరిగి ఇంటికి చేరుకునేవారు. అయితే తేదీ 17.01.2026 న ఉదయం 9.00 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ తెలియజేయకుండా బయటకు వెళ్లిన ఆమె, పాఠశాలకు కూడా హాజరు కాలేదునీ, అప్పటి నుంచి ఇప్పటివరకు తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అరుణ ఎత్తు సుమారు 5.2 అడుగులు కాగా, చివరిసారిగా ఆరెంజ్ రంగు శారీ ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు వెంటనే మీర్ పేట్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 8712662646, 8712662299 పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. మీర్ పేట్ ఎస్హెచ్ఓ శంకర్ కుమార్ నాయక్ పోలీస్ బృందానికి ప్రజలు సహకరించాలని కోరుతున్నారు.

## తెలుగు జాతి గౌరవాన్ని రాజకీయంగా, సాంస్కృతికంగా ప్రపంచానికి చాటిన మహానాయకుడు ఎన్‌టీఆర్ : మాధవరం రంగారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :విశ్వవిఖ్యాత నట సార్వభౌములు, పద్మశ్రీ డాక్టర్ స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్‌టీఆర్) వర్ధంతిని పురస్కరించుకొని వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్‌లో ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కుల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య తో కలిసి ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగు జాతి గౌరవాన్ని రాజకీయంగా, సాంస్కృతికంగా ప్రపంచానికి చాటిన మహానాయకుడు ఎన్‌టీఆర్ అని కొనియాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన చేపట్టిన సంస్కరణలు నేటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
19 జనవరి 2026

# కడ్తాల్‌లో ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

- పార్టీ శ్రేణుల మధ్య జన్మదిన కేక్ కట్‌చేసి ప్రజలకు పంపిణీచేసిన ఎమ్మెల్యే
- తన సతీమణి, కాంగ్రెస్ నాయకులతో కలిసి మైసిగండిలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 18): కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మైసిగండిలో కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కడ్తాల్ మండల కేంద్రానికి సతీమణి మాధవిరెడ్డితో కలిసి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక సర్పంచ్ రాయికంటి బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే తన పుట్టినరోజు కేక్‌ను కట్‌చేసి ప్రజలకు పంపిణి చేశారు. అనంతరం మండల పరిధిలోని మైసిగండికి చేరుకున్న కసిరెడ్డి దంపతులను మైసిగండి సర్పంచ్ జఠావత్ ప్రేమజవహర్‌లాల్ నాయక్, ఉపసర్పంచ్ కేతావత్ హీరాసింగ్‌నాయక్, మాజీ వార్డుసభ్యులు తులసిరాంనాయక్, కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కడ్తాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వార్డుసభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్పతినాయక్, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మైసిగండిలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గణేష్ గౌడ్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి రాజకీయ నాయకున్ని కదిలించే శక్తి మీడియాకే ఉంది : జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 18) ప్రతి రాజకీయ నాయకున్ని కదిలించే శక్తి మీడియాకే సాధ్యమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పాత్రికేయుల సంక్రాంతి సంబరాల కార్యక్రమం ఆమనగల్లు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాట చేశారు సమావేశానికి కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి, వెల్దండ, చారగొండ, ఆమనగల్లు,మాడుగుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన పాత్రికేయులు హాజరైనా సమావేశానికి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా అఖిలపక్షం ఏర్పాటు చేసి బిజెపి పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. కల్వకుర్తి నీ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతానికి చెందిన వారని వారికి నియోజకవర్గంపై అవగాహన ఉందని అన్నారు. అదేవిధంగా పూర్వపు సమితి ఆమనగల్ పట్టణ కేంద్రంలో ఆర్డీవో, సబ్ రిజిస్టర్, ఎస్ టి ఓ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటుచేసి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తే ప్రజలు సంతోషిస్తారని చెప్పారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి, ఎంపీ మల్లురవిలు ప్రాంత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు .గత 45 సంవత్సరాలుగా నియోజకవర్గంలోని సమస్యల కోసం పోరాటం చేస్తే మీడియా అందించిన సహకారం వెలకట్టలేనిదని, రాబోవు రోజుల్లో నియోజకవర్గంలో సమస్యల కోసం పోరాటం చేస్తూ గతంలో మాదిరిగా సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. ఆమనగల్లు సమితి అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్నామని మీడియా ప్రతినిధులు ఈ ప్రాంత సమస్యలపై కథనాలు రాస్తే నాయకులు వాటి సమస్యల పరిష్కారం కోసం పాలకుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ప్రాంత సమస్యలను ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కల్వకుర్తిని జిల్లా కేంద్రంతోపాటు,ఆమనగల్లులో డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హరిప్రసాద్, నియోజకవర్గం లోని వివిధ మండలాలనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణే మానవ మనుగడకు మార్గం: కవి గాయకుడు జయరాజ్

### జిల్లెల్లగూడ గాయత్రీనగర్‌లో బుద్ధిస్ట్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 18): ప్రకృతిని నాశనం చేస్తే మానవ సమాజమే ధ్వంసమవుతుందని కవి, గాయకుడు జయరాజ్ హెచ్చరించారు. బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని జిల్లెల్లగూడ గాయత్రీనగర్‌లో ఉన్న సమతా నాలెడ్జి సెంటర్‌లో బుద్ధిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ... "ప్రకృతిని ఆచరించడమే బుద్ధుడిని ఆచరించినట్లే. ప్రకృతి ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల మనుషులే కాకుండా పక్షులు, జంతువులు కూడ నాశనమవు తున్నాయని, ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను నిషేధించాలని పిలుపునిచ్చారు. తాను బుద్ధుని బోధనలను ఆచరించడం, ప్రకృతిని ప్రేమించడం, ప్లాస్టిక్‌కు దూరంగా ఉండడం వల్లనే క్యాన్సర్‌ను జయించగలిగానని తెలిపారు. బౌద్ధులుగా ఆరోగ్యంగా జీవించాలంటే ప్లాస్టిక్ నిషేధం తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కవి గాయకులు మాస్టార్ జీ, చందర్ పాడిన పాటలు ప్రేక్షకులను అలరించాయి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, గౌతమ బుద్ధునిపై గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 75వ బుద్ధిస్ట్ మహాదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సొసైటీ నాయకులు పరంధాములు, రిటైర్డ్ సైంటిస్టు రాజేశ్వరరావు, నూకల నరసింహ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిందన్నారు. విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ.. డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో బుద్ధుని ఆదర్శాలను చేర్చారని, జాతీయ పతాకంలోని ధర్మచక్రం బుద్ధుని చిహ్నమని గుర్తు చేశారు. మహాత్మా గాంధీ "సత్యమేవ జయతే సూక్తులను స్వీకరించారన్నారు. ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అంబేద్కర్ మార్గాన్ని అనుసరించాలంటే క్రమశిక్షణ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ ఐఏఎస్ సుబ్బారావు మాట్లాడుతూ.. ఈ దేశానికి బుద్ధిజమే మార్గదర్శమని, బుద్ధుని బోధనలే ప్రజలను జ్ఞానవంతులను చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధిస్ట్ సొసైటీ నాయకులు డాక్టర్ సత్తయ్య, నరసింహ, రాజేశ్వరరావు, తెలంగాణ శ్యామ్, మాస్టార్ జీతో పాటు బుద్ధిస్టులు, అంబేద్కర్ రైట్లు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### చౌదరి గూడెం లోనీ 3వ వార్డులో రోడ్డుపై పారుతున్న మురుగునీరు తొలగింపు

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:18): ఆదివారం నాడు ఉదయం చౌదరి గూడెం గ్రామ పంచాయతీ లో నీ 3. వార్డులో రోడ్డుపై పారుతున్న మురుగునీరు ను గ్రామ సర్పంచ్ బొ డం పాటి శ్వేత చంద్రబాబు గౌడ్ జే సి బీ సహాయంతో చదును చేసి నట్లు సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్ తెలిపారు. చంద్ర బాబు మాట్లాడుతూ కమ్మరిపేట లో నీ మూడవ వార్డు సభ్యులుప్రజలు ఇక్కడ పారుతున్న మురుగునీరు ను తొలగించి మాకు ఇబ్బంది కలగకుండా చెయ్యాలని సర్పంచ్ ను గ్రామస్థులు కోరడంతో వెంటనే స్పందించి జే సి బీ నీ రప్పించి రోడ్డుపై పారుతున్న మురుగునీరు ను తొలగించి, సైడ్ లో డ్రైనేజీ కాలువను తొవ్వించ్చారు. అక్కడి నుంచి 2. వ వార్డు వరకు రోడ్డు ట్రాక్టర్లతో మొరం వేసి, ఆ రెండు వార్డుల లో మట్టి రోడ్డు వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హజర్ అలీ, వార్డు సభ్యులు కాజ, రాఘవేందర్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మసూద్, జాని, కాంతం, ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## మాడ్గులలో ఫిబ్రవరి 1 నుండి రామకోటి గీతాజ్ఞాన యజ్ఞం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 18): మాడ్గుల మండల కేంద్రంలోని రామాలయంలో ఫిబ్రవరి 1 నుండి రెండురోజుల పాటు రామకోటి గీతాజ్ఞానయజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించాలని భక్తబృందం నిర్ణయించినట్లు మాడ్గుల ఆర్యవైశ్య సంఘం నాయకులు పోలిశెట్టి సురేష్‌గుప్త తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షణే సంకల్పంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల భక్తులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీలు, సంఘాలకు అతీతంగా నాయకులంతా తరలిరావాలని భక్తబృందం కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం మాడ్గుల రామాలయంలో రామకోటి గీతాజ్ఞాన యజ్ఞం నిర్వాహణపై సన్నాహక సమావేశం నిర్వహించి అందుకు సంబంధించి రూపొందించిన ప్రచార కరపత్రాలు ఆవిష్కరించడం జరిగిందని, ఈ యజ్ఞం విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని పోలిశెట్టి సురేష్‌గుప్త కోరారు.

## ఖమ్మం భారీ బహిరంగ సభకు బయలుదేరిన తుర్కయంజాల్ సీపీఐ నాయకులు

- ఖమ్మం బహిరంగ సభ నిర్వహణకు సహకారంగా 51,000 రూపాయలను విరాళంగా అందజేసిన మాజీ కౌన్సిలర్ కోశికె ఐలయ్య





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 18 ) : కాంగ్రెస్ మిత్రపక్షమైన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఖమ్మం పట్టణంలో నిర్వహించునున్న భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా తుర్కయంజాల్, తొర్రూర్ డివిజన్‌ల నుంచి సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొంతం మాధవ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. సభకు బయలుదేరిన బస్సును తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన మాజీ 22వ వార్డు కౌన్సిలర్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సభను విజయవంతం చేయాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సభ నిర్వహణకు తనవంతు సహకారంగా కోశికె ఐలయ్య 51,000 రూపాయలను కొంతం మాధవ రెడ్డికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు

### కోర్టులో కేసు నడుస్తుండగా

## ఎన్నికలకు ఎలా వెళ్తారు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే కేసు హైకోర్టులో నడుస్తుండగా మున్సిపల్, ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు ఎలా వెళ్తారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, బీసీ జేఏసీ చైర్మన్, ఎం పి ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం 14 బి.సి సంఘాలు జాతీయ బి.సి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి నీల వెంకటేష్, పగిళ్ల సతీష్ సమన్వయం చేశారు.